MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
GHMC hmda TS-bPASS
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
ఆదివారం 1-2-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

నల్గొండలో వెలుగుచూసిన

# కామ పిశాచి వికృత రూపం



- నాంపల్లి మండలం కేతపల్లిలో ఘోరం
- పాలిస్తున్న తల్లిపై పెట్రోల్ పోసి నిప్పు అంటించిన సుజాత
- మృత్యువుతో పోరాడుతూ తల్లి, చిన్నారి మృతి..
- తల్లి ఒడిలోనే 80 శాతం కాలిన గాయాలతో, గాలిలో కలిసిన బాబు ప్రాణాలు.



2లో

ప్రియుడి కోసం కన్నకూతుర్లను సైతం బలిపశువులను చేసిన నిందితురాలు, వివరాల్లోకి వెళ్తే.. తల్లి అంటే రక్షణ ఇవ్వాలి.. కన్నబిడ్డల భవిష్యత్తుకు బాటలు వేయాలి, కానీ ఇక్కడ ఒక మహిళ అక్రమ సంబంధం మోజులో పడి, విచక్షణ కోల్పోయి రాక్షసిగా మారింది.

నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్)

# పట్టుదలతో చదివితే అనుకున్నది సాధించడం కష్టం కాదు

- డా. సుగుణ పదవీ విరమణ సభలో ఒరిస్సా ప్రభుత్వ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కమీషనర్, స్టాప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల డైరెక్టర్ జనరల్ పి.అన్వేషరెడ్డి.
- ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధనలు : ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.
- డా. సుగుణ సేవలు అభినందనీయం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి.
- ఉపాధ్యాయులకు ఆదర్శనీయం జిహెచ్ఎం డా. సుగుణ : రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీంద్రరావు.
- రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ డా. సుగుణ ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికిన అధికారులు, విద్యార్థులు

4లో

# అంబేద్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

**--- కత్తుల లింగస్వామి**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం గుండ్రాశీపల్లి గ్రామ అంబేద్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు కత్తుల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి సీమ అంజయ్య గార్లు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు గుండ్రాశీపల్లి గ్రామంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ కోసం, రిజర్వేషన్లను కాపాడుకోవడం కోసం సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని, రాజ్యాంగపరమైన హక్కుల సాధన కోసం ఉద్యమాలు, పోరాటాలను ఉధృతం చేస్తామని తెలిపారు. నూతన కమిటీకి సహకరించిన సంఘం సీనియర్లకు, సలహాదారులకు, సంఘ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్లు, ముఖ్య సలహాదారులు బుస్సు నరసింహ, దుబ్బ కుమారస్వామి, కాసర్ల నరసింహ, రత్నం నరసింహ, బుస్సు బిక్షపతి, కురుమతి బిక్షపతి, దుబ్బ శ్రీనివాసు, బుస్సు యాదయ్య, సీమ రాములు, బుస్సు శ్రీనివాస్, బుస్సు వరప్రసాద్, రత్నం నాగరాజు,బుస్సు మధుసూదన్, దుబ్బ విగ్నేశ్వర్, కాసర్ల రాజు, జిల్ల లింగస్వామి, జిల్ల వెంకటేష్, రెడపాక రవి, రెడపాక శంకర్, రెడపాక సురేష్, బడే అజయ్,కురుమతి లింగస్వామి,బుస్సు భాస్కర్, బుస్సు భాను ప్రకాష్, రెడపాక లింగస్వామి,రెడపాక నరేష్, కాసర్ల ముత్తయ్య, బుస్సు రాజేష్,సీమ రంజిత్, సీమ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ గుండ్రా శీపల్లి




**నూతన కమిటీ**

అధ్యక్షులు:- కత్తుల లింగస్వామి
ప్రధాన కార్యదర్శి:- సీమ అంజయ్య
ఉపాధ్యక్షులు:- 1.రత్నం వెంకటేష్
2. వలిగొండ నరేష్
సహాయ కార్యదర్శిలు:- 1.కాసర్ల అశ్విని కుమార్
2. బుస్సు లింగస్వామి కోశాధికారి:- బుస్సు శ్రీకాంత్
క్రీడల కార్యదర్శి: - మస్కు మత్స్యగిరి
సాంస్కృతిక కార్యదర్శి: - దుబ్బ శివలింగం సీనియర్లు, గౌరవ సలహాదారుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

## కార్పొరేషన్ పోరు ఎమ్మెల్యే సీటుకు బీజం!

**మంచిర్యాల:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నామినేషన్ల ఘట్టం ముగియడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. 60 డివిజన్లకు గాను 615 నామినేషన్లు దాఖలు కావడం ద్వారా ఈ ఎన్నికలు సాధారణ స్థానిక పోరు కాదని,రానున్న అసెంబ్లీ రాజకీయాలకు కీలక మలుపు అని స్పష్టమవుతోంది. పార్టీల వారీగా నామినేషన్ల సంఖ్య చూస్తే పోటీ తీవ్రత అర్థమవుతుంది. బీజేపీ నుంచి 177,టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నుంచి 159,కాంగ్రెస్ పార్టీ నుంచి 150 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎంఐఎం 4,బీఎస్పీ10,ఆమ్ ఆద్మీ పార్టీ 11 నామినేషన్లు వేయగా, ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీల నుంచి 58, ఇండిపెండెంట్లు 44 మంది పోటీలో నిలిచారు. కొంతమందికి పార్టీల టికెట్ లు దక్కకపోవడంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో నిలబడుతున్నారు. వాస్తవానికి ఎన్నికల్లో అసలు పోరు డివిజన్ స్థాయిలో కాకుండా మేయర్ పదవి చుట్టూనే తిరుగుతోంది. ఈసారి మేయర్ పదవి బీసీ జనరల్ కు కేటాయించడంతో రాజకీయ సమీకరణాలు పూర్తిగామారిపోయాయి. మేయర్గా ఎన్నికయ్యే నాయకుడికి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ దక్కే అవకాశాలు ఎక్కువగా ఉండటమే పార్టీల ఆరాటానికి ప్రధాన కారణం. ఇటీవలి కాలంలో బీసీ నాయకులతో పాటు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన నాయకులు కూడా తమ రాజకీయ హక్కుల కోసం గట్టిగ పోరాడుతున్నారు. “కేవలం కార్యకర్తలుగా మిగిలిపోకుండా అధికార కేంద్రాల్లోక నిలవాలని ” అనే ఆలోచన బలపడింది. ఈనేపథ్యంలో కార్పొరేషన్ ఎన్నికలు వారి రాజకీయ భవిష్యత్తుకు పునాదిగా మారుతున్నాయి. మంచిర్యాల నియోజకవర్గం జనరల్ స్థానం కావడంతో ఇప్పటివరకు దిగువ స్థాయి నాయకులు ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేసి ఓటములు చవిచూశారు. అయితే ఈసారి కార్పొరేషన్లో బలమైన ఆధిపత్యం సాధిస్తే, అదే అసెంబ్లీ రాజకీయాలకు మెట్టు అవుతుందన్న నమ్మకం నాయకుల్లోకనిపిస్తోంది.

## నల్గొండలో వెలుగుచూసిన 'కామ'పిశాచి వికృత రూపం..!

నల్గొండ జిల్లా, నాంపల్లి మండలం, కేతెపల్లి గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. గ్రామానికి చెందిన కుందేలు నాగేష్ (28)తో, సుజాత(35)అనే మహిళ గత కొంతకాలంగా, వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ కారణంగా నాగేష్ భార్య తమ అక్రమ బంధానికి అడ్డు వస్తుందనే నెపంతో, సుజాత ఆమెను అంతం చేయాలని నిర్ణయించుకుంది. ఇంట్లో ఆరు నెలల పసిబిడ్డకు పాలిస్తున్న సమయంలో, ఏమాత్రం కనికరం లేకుండా లోపలికి ప్రవేశించి పెట్రోల్ పోసి నిప్పు అంటించింది. ఈ ఘోర దాడిలో తల్లి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆమె ఒడిలో పాలు తాగుతున్న ఆరు నెలల పసిబిడ్డ 80 శాతం కాలిన గాయాలయ్యాయి. మృత్యువుతో పోరాడుతూ ఆ బాబు, ఆసుపత్రిలో మృతి చెందాడు.. పాలు తాగే బిడ్డ అని కూడా చూడకుండా, సుజాత చేసిన ఈ పనిపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. పోలీసుల ప్రాథమిక విచారణలో దిగ్భ్రాంతికరమైన నిజాలు బయటపడ్డాయి.!? సుజాత కేవలం తను తప్పు చేయడమే కాకుండా, తన ఇద్దరు కన్నకూతుర్లను సైతం నాగేష్తో, శారీరకంగా గడపడానికి బలవంతం చేసినట్లు సమాచారం. తన స్వంత బిడ్డల భవిష్యత్తును చిదిమేస్తూ, మరొక కుటుంబాన్ని బలితీసుకున్న సుజాత ప్రవర్తన, పోలీసులనే విస్మయానికి గురిచేస్తోంది. అక్రమ సంబంధాలు పచ్చని సంసారాల్లో, ఎలాంటి చిచ్చు పెడుతున్నాయో చెప్పడానికి కేతెపల్లి ఘటనే నిదర్శనమని చెప్పుకోవాలి. ఒక తల్లి అయ్యుండి మరో తల్లిని సజీవ దహనం చేయడం, పైగా తన కూతుర్లనే ఇబ్బందులకు గురి చెయ్యడం, మృగ ప్రవృత్తికి పరాకాష్ఠనే అనుకోవాలి.. పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితురాలు సుజాతను అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న నాగేష్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ అక్రమ సంబంధం ఒక చిన్నారి జీవితం అంధకారంలోకి నెట్టివేయగా, మరో చిన్నారి మృత్యువు ఒడిని చేరుకుంది. ఈ సంఘటనతో నల్లగొండ జిల్లా ఒక్క సారిగా ఉల్లిక్కి పడింది. రోజు రోజుకు మానవ సంబంధాలు మంట కలిసి, కేవలం అక్రమ సంబంధాలకే విలువ పెరిగేలా కనపడుతుంది.. దేశ వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు, రోజుకొక్కటి పుట్టుకొస్తున్నాయి.. ఏదేమైనా ఈ సంఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు..



## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాని కలిసిన సర్పంచ్ బీరప్ప

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 31:** తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాని హైదరాబాదులో శనివారం రోజు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పలపహాడ్ గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప గ్రామంలో ఉన్న పలు సమస్యల గురించి వారి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని వారిని కోరారు.

## అంతర్జాతీయ కరాటే లో బంగారు పథకాలు సాధించిన జతీష్

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్)** అంతర్జాతీయ కరాటే పోటిలో 2గోల్డు మెడల్స్ సాధించి ప్రతిభ చాటిన బుడతడు. వివరాలలోకి వెళ్తే మద్దిరాల మండలం ముకుందా పురం గ్రామానికి చెందిన మీసాల జతీష్ విశాఖపట్నం స్వర్ణభారతి ఇండోర్ స్టేడియం నందు కరాటే ఇండియా ఆర్గనైజేషన్ లో భాగమైన యునైటెడ్ షోటోఖాన్ కరాటే డూ ఇండియా మరియు మహిర షోటోఖాన్ కరాటే డూ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో కరాటే పోటిలు జరిగాయి. ఈ పోటిలో 4 దేశాల మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు పాల్గొన్నారు .ఈ పోటీలలో ముకుందా పురం గ్రామానికి చెందిన మీసాల జతీష్ కటాస్ విభాగంలో బంగారు పతకం, మరియు కుమితే విభాగంలో మరో బంగారు పతకాలను సాధించాడు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యను అభ్యసిస్తూ చిన్నప్పటి నుండి క్రీడలలో చురుగ్గా రాణిస్తూ పాల్గొన్న ప్రతి అంతర్జాతీయ పోటీలలో బంగారు పథకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావడం గర్వకారణం అని కోచ్ మాస్టర్ మహేష్ నాయక్ కొనియాడారు .



# బ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో భవనిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భవనిర్మాణ కార్మిక సంఘం వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేయడం జరిగింది. శనివారం భవనిర్మాణ కార్మిక సంఘం వలిగొండ మండల కమిటీ సమావేశం మొగిలిపాక ఎల్ల స్వామి అధ్యక్షతన పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొరిగే సోములు ముఖ్య అతిథులుగా విచ్చేసి సమ్మె కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం 3 వ సారి అధికారంలోకి వచ్చిన తరువాత బ్రిటిష్ కాలంలో పోరాడి తెచ్చుకున్న కార్మిక 29 చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో పెట్టుబడిదారులుకు అనుకూలంగా 4 లేబర్ కొడ్లను తీసుకొచ్చింది అని, ఈకోడ్ల వల్ల కార్మికులు తమ హక్కులును పూర్తిగా కోల్పోతున్నారు. ఈ కోడ్ ల అమలు అయితే కార్మికుల వేతనాలు చట్టం మరియు కనీస వేతనాలు చట్టం రద్దు అయితుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కోడ్ ల రద్దుకై ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త సమ్మెలో భవనిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికుల్ని కోరారు. ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశ, మల్గ బీరప్ప ఆరూరు నరసింహ నల్గా కుమార్ పోలపాక శంకర్ కందుల శీను తిరుమలేశా చేకూరి నాగేష్ పద్మయ్య రామచంద్రం సింగారం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవం...



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని గుల్మోహన్ పార్క్ నేతాజీ నగర్ లో శ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం రెండవ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. శనివారం ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో ఆలయ రెండవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీ లో తెల్లవారుజామున బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ భగవతి రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ శివ నాగేంద్ర స్వామి దేవాలయంలో అర్చనలు నిర్వహించిన అనంతరం హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఉదయం విగ్నేశ్వర పూజలతో ప్రారంభమై హనుమాన్ విగ్రహానికి అభిషేకం నిర్వహించిన వేద బ్రాహ్మణులు హోమం నిర్వహించారు. కాలనీవాసులు పరిసర ప్రాంతాల్లో ఉన్న భక్తులు వేలాదిమంది హాజరై ప్రత్యేక పూజలు తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, ఉరిటి వెంకటరావు, రాగం మల్లికార్జున్ యాదవ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, సురేందర్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆశనోళ్ళ వెంకటేష్ గౌడ్, కోశాధికారి రామేశ్వరం రెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్ ముదిరాజ్, ఎం. సంతోష్ కురుమ, ఆర్ రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శిలు ఎం మహేష్ కురుమ, బుచ్చన్న, ఉప్పరి దయాసాగర్, కార్యనిర్వాహక కార్యదర్శిలు లావా చారి, యాదగిరి సాగర్, ఎం శ్రీను కురుమ, సాంబరాజు, కార్యవర్గ సభ్యులు పి. నర్సిరెడ్డి, సోమేశ్ రెడ్డి, డి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 31(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సుఉత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన సంస్థాన్ నారాయణపురం గ్రామసర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. సందర్భంగా మహమ్మద్ సులేమాన్ ఉస్మాన్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 13వ తేదీ శుక్రవారం రోజు రాచకొండ గాలిబ్ బాబా హజ్రత్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అయితాయి. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సంస్థాన్ నారాయణపురం గ్రామం నుండి రాచకొండ దర్గా వరకు గంధం ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల పెద్దలు, పత్రిక విలేకరులు గంధం ఊరేగింపులో పాల్గొంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్, వార్డ్ మెంబర్ పందుల యాదగిరి గౌడ్, రాపర్తి బుచ్చయ్య గౌడ్, గార్లపాటి వెంకటేష్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, మహమ్మద్ హర్షద్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గ రాములు ముదిరాజ్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్, ఎస్టీ సెల్ మండలం నాయకుడు ఆంబోత్ రామునాయక్, మహమ్మద్ రియాజ్ షరీఫ్, గ్రామప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.





వంచనగిరి సమ్మయ్య అంతిమ యాత్రలో పాల్గొన్న వైశాలి లింగన్న

**ఘన్ పూర్, జనవరి 31(క్రైమ్ మిర్రర్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘన్ పూర్ మండలం నాగవీది గ్రామానికి చెందిన వంచనగిరి సమ్మయ్య తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారన్న వార్త తెలియగానే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వైనాల లింగన్న అక్కడికి చేరుకొని పార్థివ దేహంపై పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల్లో పాల్గొన్న వారిలో సాంబయ్య, మల్లేష్, రాజు, లింగయ్య, సత్తెనపల్లి శంకర్, కొడుకుల రాజు, అనీల్ కుమార్, శివ, రమేష్, సతీష్, అశోక్, బంధుమిత్రులు గ్రామస్తులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిధులతో ఐమాక్స్ లైట్లు బిగింపు



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం మరియు గ్రామ పంచాయతీలోని శివాలయం చౌరస్తాలో గత కొన్ని రోజులుగా ఐమాక్స్ లైట్లు వెలుగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడం గమనించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ శుక్రవారం రోజు నూతన లైట్లు బిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, రాచమల్ల సత్తయ్య, అబ్బసాయిలు, మల్గ బీరయ్య, రామచంద్రారెడ్డి, ఎండీ అహ్మద్, బండ చంద్రయ్య, కోరే వెంకన్న, నర్సింగరావు, రాములు, నాతి బిక్షపతి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు అన్నప్రసాదం

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివదీక్ష చేస్తున్న స్వాములకు శనివారం రోజు సిపిఐ పార్టీ జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం ధనలక్ష్మి దంపతులు (బిక్ష, అల్పాహారం)ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆ పరమేశ్వరుడు అష్టఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలని శివ స్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, మరియు గురు శివస్వామి అయోధ్య, శివ స్వాములు నరసింహ, సోమేశ్, నర్సిరెడ్డి, శ్రీశైలం, భాగ్యలక్ష్మి, శ్యామ్, విజయ్, ఉపేందర్, వెంకటేష్, యాదగిరి నర్సయ్య, ప్రసాద్, సంతోష్, సందీప్, పురుషోత్తం, దామోదర్ సాయి, రాజు, మల్లేష్, విప్లవ్, రవి, సురేష్, భక్తులు తదితర స్వాములు పాల్గొన్నారు.



## ప్రశాంతమైన జీవితం పల్లెల్లో..



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 31:** అసూయ లేని మనసు అహంకారం తెలియని హృదయం బ్యాంక్ బ్యాలెన్స్ లేని జీవితం రేపటి లెక్కలు లేని రోజులు ప్రపంచాన్ని నడిపించే నాయకుల దగ్గర కూడా లేని నిజమైన ప్రశాంతత ఈ పల్లె నవ్వులోనే ఉంది.కొన్ని సార్లు నవ్వు మాట్లాడుతుంది, మిగతావన్నీ నిశ్శబ్దమవుతాయి. ప్రశాంతమైన జీవితం పల్లెల్లోనే దొరుకుతుంది.

## గోడౌన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** ఖమ్మం జిల్లా మధిర మండలం,దెందుకూరు గ్రామంలోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనకి చేశారు. గోడౌన్‌లో నిల్వ ఉన్న సన్న బియ్యం నాణ్యతను, నిల్వలను తనిఖీ చేశారు..ఈ సన్న బియ్యాం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లును వారు క్షుణ్ణంగా పరిశీలించారు.. ఎగుమతులు దిగుమతుల వివ రాలను అడిగి తెలుసుకున్నారు, బియ్యం నిల్వల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకు సంఘం (జి జే ఎల్ ఏ ) డైరీ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి(నయాబజార్), జనవరి 31:** నయాబజార్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం.డైరీ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం గౌరవ సలహాదారులు, కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ మరియు ప్రిన్సిపల్ సంఘ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.౦. రామారావు గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని అని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి..రాజకుమారి గారు మాట్లాడుతూ, అధ్యాపకుల సమన్వయానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షురాలు డి. ప్రమీల గారు, కార్యదర్శి దీ. నాగేశ్వరరావు గారు పాల్గొని డైరీ విశిష్టతను వివరించారు వీరితోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం జిల్లాకార్యవర్గ సభ్యులు, నయాబజార్ కళాశాల అధ్యాపక బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# పట్టుదలతో చదువితే అనుకున్నది సాధించడం కష్టం కాదు





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** ప్రతి విద్యార్థి తాను ఎంచుకున్న రంగంలో రాణించాలంటే పట్టుదలతో చదువితే అది ఏ మాత్రం కష్టం కాదని, ఎంతో సులభతరంగా మారుతుందని ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కమీషనర్ మరియు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల డైరెక్టర్ జనరల్ పి. అన్వేషరెడ్డి, ఐఎ ఎస్ అన్నారు. అందుకోసం 9వ, 10వ తరగతి నుంచే విద్యార్థులు దిశ నిర్దేశం చేసుకోవాలని సూచించారు. శనివారం రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆ పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ డాక్టర్ ఎం. సుగుణ ఆత్మీయ పదవీ విరమణ సభలో ఆమె రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి, రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీంద్రరావు, విద్యాభారతీ దక్షిణ దక్షిణ మధ్యక్షేత్రం సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, హైకోర్ట్ న్యాయవాది, మాజీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యుగేందర్ రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్వేషరెడ్డి, ఐఎఎస్ మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లి డా. సుగుణ కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. రాజేంద్రనగర్ హైస్కూల్లో చదువుకుంటున్న వెయ్యి మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులను ఆమె సొంత బిడ్డలా విద్యలో రాణించాలని నిరంతరం శ్రమించారని, 36 ఏళ్ల ఉద్యోగ సర్వీసులో పాఠశాలనే ఇల్లుగా , అక్కడ చదువుకోవడానికి వచ్చే విద్యార్థులే తన పిల్లలు భావించి ఆమె తన కర్తవ్యాన్ని నిర్వర్తించారని చెప్పడానికి సర్వీసులో ఇంకా మిగిలి ఉన్న 700 పై చిలుకులు సెలవులు దర్శనమన్నారు. విద్యార్థులు ఆందోళన పడకుండా పాఠశాలలో బోధించే విద్యను ఇష్టంగా నేర్చుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకోవడం పెద్ద సమస్య కాదని చెప్పారు. ప్రతి ఒక్కరూ తాము ఎంచుకున్న లక్ష్య సాధన కల నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నత చదువు, క్రీడలు, నాట్యం, చిత్రలేఖనం ఏదైనా సరే అంకుఠిత దీక్ష, పట్టుదలతో సాధన చేస్తే అసాధ్యం కూడా సుసాధ్యం అవుతుందని తెలిపారు.

**ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ విద్యాబోధనలు : ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదవుకుటున్న విద్యార్థులు ప్రైవేట్ కార్పొరేటర్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నారని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. పదవీ విరమణ చేస్తున్న గెజిటెడ్ హెడ్ మాస్టర్ డా. ఎం. సుగుణ, హైకోర్ట్ న్యాయవాది యుగేందర్ రెడ్డి దంపతులకు ఆయన శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇక్కడ రోజు 1000 మంది విద్యార్థుల నడుమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వహించిన డా. సుగుణ పదవీ విరమణ సహజమే అయినా పాఠశాలకు , ఆమెకు తీరని లోటే అన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలో గడిపే ఉపాధ్యాయులు విద్యార్థులందరు తమ పిల్లలే అన్న భావనతో పని చేస్తారని గుర్తు చేశారు.

**డా. సుగుణ సేవలు అభినందనీయం : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి**

రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ ను ఉత్తమ స్థానంలో నిలపడానికి ఆ పాఠశాల హెడ్ మాస్టర్ గా డాక్టర్ సుగుణ చేసిన సేవలు అభినందనీయమని రంగారెడ్డి, మహబూబ్ నగర్, హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవిఎన్.రెడ్డి కొనియాడారు. తాను ఎమ్మెల్సీగా గెలిచాక మొట్టమొదట రాజేంద్రనగర్ పాఠశాలలో విద్యార్థులకు తన సొంత నిధులతో హెడ్ మాస్టర్ సుగుణ సమక్షంలో టెబుల్స్ సమకూర్చానని గుర్తు చేశారు. ఇక పై కూడా పాఠశాల ఉపాధ్యాయులు కోరిన మేర ప్రభుత్వం తమకు నిధులు మంజూరు చేస్తే విద్యార్థుల సౌకర్యాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.

**ఉపాధ్యాయులకు ఆదర్శనీయం జిహెచ్ఎం డా. సుగుణ : రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీంద్రరావు**

రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు రాజేంద్రనగర్ గవర్నమెంట్ హైస్కూల్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ డాక్టర్ పి. సుగుణ ఆదర్శనీయురాలని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి. సుశీంద్రరావు అన్నారు. పదవీ విరమణ సభలో పాల్గొన్న ఆయన డా. సుగుణ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా డిఈవో పి. సుశీంద్రరావు మాట్లాడుతూ తాను రాజేంద్రనగర్ పాఠశాలకు నాలుగు సార్లు ఆకస్మిక తనిఖీకి వచ్చానని, తాను వచ్చిన ప్రతిసారి హెడ్ మాస్టర్ గా తన కర్తవ్య విధి నిర్వాహణలో పాఠశాలలోనే డా. సుగుణ నిమగ్నమై ఉండడం ప్రత్యక్షంగా గమనించాని చెప్పారు. పలు మార్లు ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఆమె అవార్డులు అందుకున్నారని, డా. సుగుణ పదవీ విరమణ పాఠశాలకు పెద్ద లోటు అని ఆయన అన్నారు. విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమ చూపిన ఆమెకు తన సొంత పిల్లలు దేశంలో అత్యుత్తమ స్థానాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే అవకాశం ఆ భగవంతుడు కల్పించాడని తాను భావిస్తున్నట్లు డిఈఓ తెలిపారు. ఒక ప్రధానోపాధ్యాయురాలు పదవీ విరమణ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరుకావడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. అది ఆమె అంకితభావంగా చేసిన సేవలకు గుర్తింపు అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ అధికారి కె. శంకర్ రాథోడ్, రాష్ట్ర డిజిపి కార్యాలయానికి చెందిన ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జగదీశ్వర్, సర్పంచ్ ప్రతాప్ రెడ్డి, వెంగళ సుధాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్. గిరిధర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హన్మంత్ రావు, రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఎ. క్రిష్ణ తోపాటు వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రవికుమార్ గుప్త, రాజేంద్రనగర్ హైస్కూల్ ఇంచార్జీ హెడ్ మాస్టర్ జయ శ్రీనివాస్, హెడ్ మాస్టర్లు , ఉపాధ్యాయులు మధులత, పద్మ, నర్సింహా చారి, సుజాత, రోహిత్ రెడ్డి, బాబురావు, అనంతచారి, వెంకటయ్య, ఝాన్సీ రాణి, నవనీత, వెంకటేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బీజేపీ గోషామహల్ జిల్లా అధ్యక్షుడు వై. శ్రీధర్, ఆ పాఠశాల 1982–83 ఎస్ సి బ్యాచ్ విద్యార్థులు వై. చిన్మయానందస్వామి, క్రిష్ణారావు, వై. వివేకానంద స్వామి, బీజేపీ నాయకులు బాబురావు, మంత్రి శేఖర్, సంజీవ, పెంటయ్య, సుబ్బారావు, కాంగ్రెస్ నాయకులు లలిత్ , పలుగుచెరువు మహేష్ , రగడంపల్లి శ్రావణ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు జగన్మోహన్ రెడ్డి, శరవణ్ కుమార్, పి. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపీడీవో

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోనిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారికి మరియు రన్నరప్‌లకు బహుమతుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.జలెందర్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢత్వం పెరుగుతుందని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించేందుకు ఇవి దోహదపడతాయని, మండల స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఆయన తెలియజేశారు.ఈ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి క్రీడా ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా ఖండంలోని అతి పెద్ద జాతర సమ్మక్క, సారక్క

**పాపిరెడ్డి నగర్ లోగల సమ్మక్క సారక్కలను దర్శించుకున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, జనవరి 31 (క్రైమ్ మిర్రర్) :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర సమ్మక్క సారక్క జాతారని పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ ఆస్బెస్టాస్ కమాన్ వద్ద పాపిరెడ్డి నగర్ లో గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మలను పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి శాసనసభ్యులు ఆరేకేపూరి గాంధీ, స్థానిక 248 వెంకటేశ్వర్ నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ కమిటీ అధ్యక్షుడు అల్లం రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు గంధం రాములు, చిరుమర్తి రాజు, చర్ల రామకృష్ణారెడ్డి, మహేష్ గౌడ్, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, అక్కిరెడ్డి, బాల నర్సయ్య, శ్రీకాంత్ గంగుల రాజిరెడ్డి, వావిల్ల బుగ్గయ్య, బాలు యాదవ్, శ్రీధర్ పటేల్, శ్రీనివాస్ రెడ్డి, బాలు, కిషోర్, కిరణ్ రాజేష్, సుధాకర్, టీవీ పద్మ,శోభ రెడ్డి, పద్మ, వెంకటలక్ష్మి, లతా, కవిత, రజిని, ప్రకాష్, వెంకటేష్ మేస్త్రీ, ప్రభాకర్, ఇతర కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలో బాధితురాలికి న్యాయం

**3 తులాల బంగారు గొలుసును అప్పగించిన బాలానగర్ పోలీసులు**

**బాలానగర్, జనవరి 31 (క్రైమ్ మిర్రర్) :** చింతల్ ప్రాంతానికి చెందిన మహిళ తన కుమారుడిని వైద్య పరీక్షల నిమిత్తం కూకట్‌పల్లిలోని దయాగ్నస్టిక్ సెంటర్‌కు 2026 జనవరి 30 న తీసుకువచ్చారు. వైద్య పరీక్షలు చేసే క్రమం లో తన కుమారుడు మెడలోని 3 తులాల (30 గ్రాములు) బంగారు గొలుసును తీసి తన తల్లికి ఇచ్చాడు. పరీక్షలు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో కూకట్‌పల్లి ఐడిపిఎల్ ఫ్యాక్టరీ సమీపంలోని హోటల్ వద్ద భోజనం కోసం చేయడానికి కారు దిగారు. భోజనం చేసిన తర్వాత ఇంటికి వెళ్లే దారిలో చూసుకోగా, ఆ బంగారు గొలుసు బ్యాగులోగానీ, కారులోగానీ కనిపించకపోవడంతో మహిళ ఆందోళన చెందుతూ బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే బాలానగర్ ఎస్‌హెచ్‌ఓ టి. నరసింహ రాజు ఆదేశాల మేరకు బాలానగర్ క్రైమ్ టీమ్ రంగంలోకి దిగింది. బాధితురాలు భోజనం చేసిన హోటల్‌ను పోలీసులు సందర్శించి, అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో ఆ గొలుసు ఎక్కడ పడింది, దానిని ఎవరు తీసుకున్నారు అనే విషయాలను పోలీసులు కేవలం గంటల వ్యవధిలోనే ఛేదించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా గొలుసు తీసుకున్న వ్యక్తి మూసాపేట నివాసిగా గుర్తించి, అతని వద్ద నుంచి 3 తులాల 30 గ్రాముల




బంగారు గొలుసును తిరిగి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు గొలుసును 2026 జనవరి 31 ఉదయం బాలానగర్ పోలీసులు బాధితురాలికి అప్పగించారు. పోయింద నుకున్న తన బంగారు గొలుసు అతి తక్కువ సమయంద లోనే వెతికి పట్టుకున్న క్రైమ్ టీమ్ సభ్యులను, ఎస్‌హెచ్‌ఓ నరసింహ రాజు, టీం సభ్యులు శ్రీనివాస్, కృష్ణ, ఇఫ్తార్ కు బాధితురాలు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల నిఘా ఉండటం, పోలీసులు తక్షణమే స్పందించడం వలన నేరాలను అరికట్టడం సులభతరమవుతోందని ఈ సందర్భంగా పోలీసులు పేర్కొన్నారు.

# నాణ్యమైన విద్య ఫలితం టీసీఎస్‌లో ఎస్ఆర్ఐటి సత్తా






**ఎస్ఆర్ఐటి విద్యార్థులకు టీసీఎస్‌లో 103 ఉద్యోగాలు**
**క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఘన విజయం**
**నాణ్యమైన విద్య విజయానికి సోపానం**
**ఎస్ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి**

**అనంతపురం, జనవరి 31(క్రైమ్ మిర్రర్):** శ్రీనివాస రామానుజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్.ఆర్.ఐ.టి) మరోసారి తన ప్రతిభను నిరూపించింది. తాజాగా నిర్వహించిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో మొత్తం 103 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం సమీపంలో ఉన్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం మా గర్వకారణం. మా విద్యార్థులు టీసీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ ఎంపికల్లో 24 మంది విద్యార్థులు టీసీఎస్ డిజిటల్ విభాగంలో ఎంపికై రూ.7.09 లక్షల వార్షిక వేతనం (సిటీసీ) పొందనున్నారని తెలిపారు. అలాగే 79 మంది విద్యార్థులు టీసీఎస్ నింజా విభాగంలో ఎంపికై రూ.3.45 లక్షల వార్షిక వేతనం (సిటీసీ) సాధించారని వివరించారు. గత పది సంవత్సరాలుగా కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రతి సంవత్సరం ప్రముఖ సంస్థల్లో విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో చేరితే విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయనే నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో కలిగించేలా కళాశాల ముందుకు సాగుతోందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ మాట్లాడుతూ, ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ విభాగం నిరంతర కృషి ఫలితంగానే విద్యార్థులు ఈ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు సాధించారని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో మరింత ఎక్కువ ప్లేస్‌మెంట్లు సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ాకళాశాల ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ మాట్లాడుతూ, ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ విభాగం నిరంతర కృషి ఫలితంగానే విద్యార్థులు ఈ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు సాధించారని తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో మరింత ఎక్కువ ప్లేస్‌మెంట్లు సాధించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన కళాశాల అధ్యాపకులు, ప్లేస్‌మెంట్స్ అధికారులకు కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మాదాపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ప్రొబేషనరీ ఐపీఎస్ అధికారులు....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ పోలీస్ స్టేషన్‌ను శనివారం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ నుంచి వచ్చిన ప్రొబేషనరీ ఐపీఎస్ అధికారులు శగున్ కుమార్, పి. అశ్విన్, విశ్వ వర్ధన్, మహిళా అధికారి మరియమ్ లిఫ్నా సందర్శించి స్టేషన్ ఫీల్డ్-లెవల్ పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ రితిరాజ్ ఐపీఎస్ అధికారులతో పరస్పర చర్చ జరిపి, నేరాల నివారణ మరియు గుర్తింపు, దర్యాప్తు విధానాలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ పరిపాలన, ఫీల్డ్ ఆపరేషన్స్ వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు.



# తెలంగాణ రాష్ట్రం తెచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, జనవరి 31 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ఎవరు గొంతు ఎత్తితే వారిపై కక్షపూరితంగా కేసులు పెడుతున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల కూకట్ పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని, ఇద్దరు మంత్రులు సమ్మక్క, సారక్క కి ఆహ్వానం ఎర్రవల్లి ఫాం హౌస్ లో ఇచ్చినప్పుడు కెసిఆర్ ని సిట్ విచారణ అక్కడ చేస్తే తప్పు ఏంటో అర్థం కావడం లేదు అని ప్రశ్నించారు. అధికారులు నోటీసులు గోడకు అంటించి పోయారని, ఒక మాజీ ముఖ్యమంత్రి నీ అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతున్నారు, కుటుంబాలలో చిచ్చు పెట్టారు అని అన్నారు. ఎవరు మాట్లాడితే వారిపై కాంగ్రెస్ పార్టీ కేసులు నమోదు చేస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన హామీలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారు అని, కాంగ్రెస్ పాలన రజాకార్ల పాలన తలపిస్తుంది అని ఎద్దేవా చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన వారికి గుణపాఠం చెప్పేరోజు వస్తుంది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.



# బోయిన్ చెరువులో గుర్రపు డెక్క తొలగించేలా వెంటనే చర్యలు తీసుకోవాలి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, బండి రమేష్ కి వినతి పత్రాన్ని అందించిన కాంగ్రెస్ నాయకులు**

**కూకట్ పల్లి, జనవరి 31 (క్రైమ్ మిర్రర్) :** ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని హస్మత్ పేట్ బోయిన్ చెరువులో గుర్రపు డెక్క పెరిగి దోమల సమస్యతో ఇబ్బంది పడుతున్నామని ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కాంగ్రెస్ నాయకులు దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో స్థానికులు టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. గుర్రపు డెక్క పెరగడంతో సమీప కాలనీ లలో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదురుకుంటున్నారనీ బండి రమేష్ దృష్టికి తీసుకు వచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఫాగింగ్ తో పాటు చెరువులో గుర్రపు డెక్క తొలగించేలా చర్యలు తీసుకుంటామని బండి రమేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ముస్తఫాలి, షహేన్షా, సలీం, సాబీర్, అస్లాం, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలో గల అప్పారెడ్డిపల్లిలో శనివారం శ్రీ ఆంజనేయ స్వామి వార్షికోత్సవంలో భాగంగా హోమం మరియు పూజా కార్యక్రమాలు పూజారులు నిర్వహించారు.ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించ బడునని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల ప్రభాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,కృపాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో బండి రమేష్ సమీక్ష



**కూకట్ పల్లి, జనవరి 31 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను మూసాపేట్ లోని కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై రమేష్ ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. రూ. 10 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి ఆమోదించింది. ఈ మేరకు పలు డివిజన్ల లో చేపట్టాల్సిన పనులను జనరల్ కమిషనర్ కు రమేష్ వివరించారు. జోనల్ కార్యాలయం నుంచి మూసాపేట చౌరస్తా వరకు రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభించనున్నారు .ఈ సందర్భంగా ఇల్లు స్థలాలు కోల్పోయే వారికి జిహెచ్ఎంసి నుంచి నష్టపరిహారాన్ని త్వరలోనే అందించనున్నట్టు వారు తెలిపారు. భరత్ నగర్ లో నిర్మించనున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఆంజనేయ నగర్, గోపాల్ నగర్, సిక్స్ ఫ్లేస్ పార్కుల్లో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

# మైనార్టీ నాయకులు రహీం షరీఫ్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం,జనవరి 31(క్రైమ్ మిర్రర్):** భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు రహీం షరీఫ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై రహీం షరీఫ్ కు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేపించి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధగోని జంగయ్య గౌడ్, కావలి బుగ్గ రాములు, రాపర్తి బుచ్చయ్య గౌడ్, గార్లపాటి వెంకటేష్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, గునిగంటి రాజు గౌడ్, మహమ్మద్ హర్షద్, సజ్జు, తదితరులు పాల్గొన్నారు

# గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జండా ఎగరాలి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 31:** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని గుమ్మడిదల మున్సిపాలిటీలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుమ్మడిదల మున్సిపాలిటీలో పార్టీని మరింత బలోపేతం చేయడం, రాబోయే ఎన్నికలకు సిద్ధం కావడం అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గుమ్మడిదల మున్సిపాలిటీ ఇన్‌చార్జ్, మాజీ డీసీసీబీ ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గుమ్మడిదల మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ గోవర్ధన్ రెడ్డి హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్సీపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్, మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో గుమ్మడిదల మున్సిపాలిటీలో ప్రతి వార్డులో పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై ఉద్యమాత్మకంగా స్పందించడం, కార్యకర్తలకు సమన్వయంతో బాధ్యతలు కేటాయించడం వంటి అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. ప్రజల మధ్య బీఆర్ఎస్ సంక్షేమ పాలనను మరింత బలంగా తీసుకెళ్లి గుమ్మడిదల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నేతలు నిర్ణయించారు.



# ఇస్నాపూర్ లో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

**పాల్గొన్న ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్**



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి31:** పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని పటాన్‌చెరు మాజీ జడ్పీటిసి గడిల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీకి చెందిన ముఖ్యమైన బీఆర్ఎస్ నాయకుల సమక్షంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఇన్‌చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరై పార్టీ బలోపేతం, రాబోయే ఎన్నికల వ్యూహాలపై కీలక దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఘణాపూర్ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ యువ నాయకులు మెరాజ్ ఖాన్, మాద్రి పృథ్వీ రాజ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కారానికి కృషి చేయడం, కార్యకర్తలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీని ఘన విజయం సాధించే దిశగా నడిపించేందుకు అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని మరింత పెంచుతూ.. ప్రజల మధ్య బీఆర్ఎస్ సంక్షేమ పాలనను విస్తృతంగా తీసుకెళ్లడం ద్వారా ఇస్నాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ విజయం ఖాయం చేసి, పార్టీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు.

# క్రైమ్ మిర్రర్ పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మార్వో సైదులు

**క్రైమ్ మిర్రర్,నేరేడుచర్ల:** ప్రజల సమస్యలపై నిత్యం స్పందిస్తూ.. అవినీతి, అక్రమాలను నిర్భయంగా వెలికితీస్తూ క్రైమ్ మిర్రర్ దిన పత్రిక పాఠకుల మన్ననలు పొందుతోందని నేరేడుచర్ల మండల తహశీల్దార్ సైదులు అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయంలో దిన పత్రిక నూతన సంవత్సర (2026) క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేస్తున్నాయని తెలిపారు. నేటి పోటీ పత్రికా రంగంలో క్రైమ్ మిర్రర్ పత్రిక ప్రజల మన్ననలను పొందుతూ నిష్పక్షపాత వార్తలతో ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి, ప్రజాసమస్యలపై స్పందిస్తూ సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని క్రైమ్ మిర్రర్ పత్రిక కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ గౌడ్, జానకిరామ్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు గ్రామ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో చండి హోమం



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు చండి హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఏనుగు సురేందర్ రెడ్డి సుగంధిని దంపతులు మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పంటలు విరివిగా పండాలని ఈ హోమం చేస్తామన్నారు. ఈ హోమాన్ని బ్రహ్మశ్రీ జనగామ చంద్రశేఖర శాస్త్రి,పండిట్ అంకిత్ శర్మ నిర్వహించారు.ధర్మకర్తలు సురేందర్ రెడ్డి దంపతులు , యాదగిరి రెడ్డి, సర్పంచ్ బీసు ధనలక్ష్మి,శంతన్ రాజు,ఎద్దు మత్స్యగిరి దంపతులు హోమంలో కూర్చున్నారు. బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు నృత్య ప్రదర్శన చేసారు.భక్తులకు అన్నదానం చేసారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,మాజీ ఎంపిపి ప్రతికంఠం హేమలత రాజు,బీసు చందర్ గౌడ్,సోలిపురం పుల్లారెడ్డి,జక్క శివ్వారెడ్డి,తొర్ర విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్ మిర్రర్ దిన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్ఐ కోటేష్

**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** పాలకీడు మండల పోలీస్ స్టేషన్ లో క్రైమ్ మిర్రర్ తెలుగు దిన పత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను మండల ఎస్ఐ కోటేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలన్నారు. జర్నలిజాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజల సమస్యలపై నిత్యం స్పందిస్తూ.. అవినీతి, అక్రమాలను నిర్భయంగా వెలికితీస్తూ క్రైమ్ మిర్రర్ దిన పత్రిక పాఠకుల మన్ననలు పొందుతోందని అన్నారు. నేటి పోటీ పత్రికా రంగంలో క్రైమ్ మిర్రర్ పత్రిక ప్రజల మన్ననలను పొందుతూ నిష్పక్షపాత వార్తలతో ముందుకు సాగుతుందన్నారు. అభివృద్ధి, ప్రజాసమస్యలపై స్పందిస్తూ సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని క్రైమ్ మిర్రర్ పత్రిక కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు కొప్పు రామకృష్ణ గౌడ్, జానకిరామ్, శ్రీను పాల్గొన్నారు.





## ఉత్తమ విద్యుత్ అధికారి పురస్కార గ్రహీత ఏఈకి యాదవ సంఘ నేతలు సన్మానం

**యాదాద్రి భువనగిరి, జనవరి 31(క్రైమ్ మిర్రర్):** విద్యుత్ సేవలలో విశేష ప్రతిభ కనబరిచిన చౌటుప్పల్ విద్యుత్ శాఖ ఏఈ సతీష్ కుమార్ యాదవ్ భువనగిరి జిల్లా కేంద్రంలో 77వ గణతంత్ర వేడుకలలో జిల్లా స్థాయి ఉత్తమ అధికారి పురస్కారంను జిల్లా కలెక్టర్ హనుమంత రావు,ఎస్పి ఆకాంక్ష యాదవ్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం చౌటుప్పల మండల, పట్టణ యాదవ సంఘ కమిటీ మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సతీష్ యాదవ్ ను కలిసి అభినందనలు తెలిపారు. ఉత్తమ అధికారి పురస్కారంను రావడంపట్ల హర్షంవ్యక్తపరుస్తూ శాలువతో ఘనంగా సన్మానం చేసి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో గుండెబోయిన అయోధ్య యాదవ్, చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్,గంగనబోయిన వెంకటేష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్,నల్ల గణేష్ యాదవ్, అవుల ఏసు యాదవ్,ఆవుల మల్లయ్య యాదవ్,గుండెబోయిన వేణు యాదవ్, గుణమోని లింగస్వామి యాదవ్,గుణమోని బాలకృష్ణ యాదవ్, బద్దుల సుధాకర్ యాదవ్, మెండే మల్లేష్ యాదవ్, ఎం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చివరి మజిలీలో ఎండిఆర్ ఫౌండేషన్ కుటుంబమైంది

**అంత్యక్రియలకు ఆర్థిక సహకారం అందించిన మాద్రి పృథ్వీరాజ్**

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జనవరి 31:** బొల్లారం జిహెచ్ఎంసి పరిధిలోని ఒక కంపెనీలో సెక్యూరిటీగా పని చేస్తున్న సుమారు 52 సంవత్సరాల వ్యక్తి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గుజరాత్‌కు చెందిన అర్జున్ రామ్ కు ఇక్కడ ఎలాంటి బంధువులు లేకపోవడం, ఉన్న ఒక్క కూతురు ఫోన్ ద్వారా చేసిన విజ్ఞప్తి మేరకు ఎండిఆర్ ఫౌండేషన్ ఆయనకు కుటుంబంగా మారింది. పేదరికం కారణంగా తక్షణం రావడం సాధ్యం కాదని తెలిపిన కూతురి మనోవేదనకు స్పందించి, ఆయనను తమ ఇంటి మనిషిగా భావించి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. జీవితం ముగిసినా.. గౌరవం ముగియకూడదని భావించి, మానవత్వమే ఎండిఆర్ ఫౌండేషన్ గుర్తింపుగా ముందుకు సాగుతుంది.



# తెలంగాణ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ టిఎన్ జిఓ యూనియన్ అనుబంధం

## ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి జనవరి31 :** ఖమ్మం జిల్లాలోని ఫంక్షన్ హాల్‌లో శనివారం తెలంగాణ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ (గాాజుగాా) జిల్లా ఫోరమ్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి. ఎన్నికల అధికారిగా పెద్దినేని రాధాకృష్ణమూర్తి టిఎన్జిఓస్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఈ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించి, ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎం.డి. జానీ బాబా (గాజుగా కుసుమంచి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం మూడు సంవత్సరాల కాలపరిమితి వరకు పదవిలో కొనసాగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యుల వివరాలు:పదవి, పేరు,పని చేస్తున్న ప్రాంతం, అధ్యక్షుడు,ఎం.డి. జానీ బాబా, కుసుమంచి, అసోసియేట్ ప్రెసిడెంట్,కె. శ్రీకాంత్, రఘునాథపాలెం, ఉపాధ్యక్షుడు- వెంకటేశ్వర్లు, ఖమ్మం అర్బన్ ఉపాధ్యక్షుడు ఎం. ఆదర్శ్,ఖమ్మం రూరల్ ఉపాధ్యక్షురాలు (మహిళా) ఎ. మౌనిక,ముదిగొండ, కార్యదర్శి,యు. శివకృష్ణ రఘునాథపాలెం,కోశాధికారి, ఆర్. బాలకృష్ణ ఏన్కూర్, జాయింట్ సెక్రటరీ-×,జి. దీపక్ రెడ్డి,కామేపల్లి,జాయింట్ సెక్రటరీ-××,బి. సాయి కుమార్ తల్లాడ,జాయింట్ సెక్రటరీ (మహిళా) కె. ప్రతిభ రఘునాథపాలెం, కల్చరల్ సెక్రటరీ,కె. నరేష్ పెనుబల్లి,స్పోర్ట్స్ &



గేమ్స్ సెక్రటరీ,కె. గురుమూర్తి,మధిర, ఆర్గనైజింగ్ సెక్రటరీ,జి. శివకుమార్,తల్లాడ వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎస్. సైదులు, జి. హరికృష్ణ, ఎన్. నాగసాయి, ఎ. వాసంతి మరియు బి. అవినాష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ౹అస్త్రశీం యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారానికి మరియు అసోసియేషన్ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారానికి జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ కార్యవర్గం ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటుందని యూనియన్ కార్యకలాపాలలో కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్.ఎస్ జైపాల్ విజయకుమార్, టౌన్ ఉపాధ్యక్షుడు దిలీప్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్

**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, జనవరి 31:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన యాస లక్ష్మమ్మ (70) గత 10రోజుల క్రితం మృతి చెందారు.శనివారం రోజు దశదినకర్మ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి,కోరే వెంకన్న,బిజెపి జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి,సిపిఐ నాయకులు మజ్జిగ నర్సయ్య,వార్డు సభ్యులు లోడి సోములు,గట్టు విశాల్, మండల నాయకులు నాతి రాజు గౌడ్, కొండపల్లి అబ్బ సాయిలు, ఎండీ అజీమ్,నాతి స్వామి,లోడి మధు,బూడిద వెంకన్న,గట్టు శంకర్,లోడి పరుశరామ్, ఉప్పలయ్య,పాల్గొన్నారు.

# ప్రచారంలో పాల్గొన్న ఒకటో వార్డు అభ్యర్థి

**--- జిట్ట నగేష్**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం లో ( 1 వ వార్డు) కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సిపిఎం అభ్యర్థి జిట్ట నగేష్ శనివారం నాడు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.గ్రామంలోని మహనీయుల విగ్రహాలకు కాంగ్రెస్, సిపిఎం నాయకులతో కలిసి వెళ్ళి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోంగ్ర మహేందర్ రెడ్డి,దేవనక పెద్దయ్య, మల్లెబోయిన మల్లేశం, నూతి సైదులు,గోకుల నరేందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,పాలమాకుల అర్జున్, చొప్పరి లింగయ్య,చొప్పరి అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.





# 13 వా వార్డు అభివృద్ధి కావాలంటే బీజేపీ పార్టీ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్పల్లి మున్సిపల్ 13వ వార్డు ప్రజలందరికీ బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్ సతీష్ కుమార్, ( నరేష్ కుమార్ ) నమస్కారాలు. శనివారం ఎన్నికల ప్రచారంలోని భాగంగా 13వ వార్డు పరిధిలోని హనుమాన్ నగర్ లోని ఓటర్లను గాయత్రి చిట్టీ బాబు తదితరులను కలిసి బిజెపి పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరడం జరిగింది. నరేంద్ర మోడీ దేశ ప్రధాని భారత దేశ కీర్తి ప్రతిష్టల కోసం చేస్తున్న అహర్నిశల కృషిని వివరించడం జరిగింది. గత అయిదారు సంవత్సరాలుగా ఉచిత రేషన్ బియ్యం ఫ్రీగా అందించిన ఏకైక పార్టీ బిజెపి ప్రభుత్వం. భారతదేశం అనగానే బీజేపీ పార్టీని గొప్ప పార్టీగా ప్రజలందరూ ఆదరిస్తున్నారు. అలాగే బీజేపీ ప్రభుత్వం ఆయన్లో అన్ని కులాల అతీతంగా హింద్, ముస్లిం, సిక్కు, క్రిస్టియన్లు అందరికి సమాన న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కూడా 13వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న నరేష్ కుమార్ నీ ఆశీర్వదించి కమలం గుర్తుకు ఓటు వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నానని తెలిపారు. ప్రజల సమస్యలకోసం పోరాటాలు, ధర్నాలు, సేవ చేసే వారికే ఓటు వేయాలని నరేష్ కుమార్ కోరారు.



# గ్రామ అభివృద్దే లక్ష్యం : సర్పంచ్ కదిరి లింగస్వామి

## చొల్లేడులో వీధి దీపాలు ప్రారంభం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మండలములోని చొల్లేడు గ్రామములో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిధుల కింద లక్ష రూపాయలతో మంజూరైన వీధిలైట్లను వార్డు సభ్యులు ,గ్రామస్తులతో కలిసి సర్పంచ్ కదిరి లింగస్వామి ప్రారంభించారు..గ్రామాన్ని అన్ని విధాలుగా అబివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ వనం అమరావతి ప్రసాద్, గ్రామ సెక్రటరీ పుష్ప, మాజీ ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య ,మాజీ సర్పంచులు మహేశ్వరి సైదులు, ముప్ప రవీందర్ రెడ్డి,గ్రామ శాఖ రవి ,మాజీ గ్రామ శాఖ రుద్రయ్య,వార్డు సభ్యులు ఉడుగుండ్ల స్వామి, జనిగల సాయిబాబా,వనం విజయ్,బుడిగపాక రవి, పగిళ్ల సరిత, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటి ఎన్నికల సందర్భంగా శనివారం నాడు 02, 09, 10, 11 వార్డుల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపాలిటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు అందించి విజయపథంలో నడిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, జడల చిన్న మల్లయ్య, ఎరుపుల పరమేష్, సిలివేరు శేఖర్ , బొబ్బలి రాంరెడ్డి, పాటి మాధవరెడ్డి, ఎస్కే ఇబ్రహీం, పాటి దివాకర్ రెడ్డి,కోనేటి కృష్ణ, శ్రీకాంతాచారి, కళ్లెం నరసింహ, సల్ల రాజు, లతీఫ్, శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

